ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 12-7-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గత తొమ్మిది సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం 8.5 కోట్ల మందికి ఉపాధి కల్పించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు.
2. రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
3. రాష్ట్రంలో అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.
4. రాష్ట్రంలో పలు చోట్ల ఈరోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 41 అడుగులకు పెరిగింది.

--------------------

**రోజ్ గార్ మేళా - కిషన్ రెడ్డి**

ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక భద్రత కల్పించిన దేశంగా భారతదేశం అవతరించిందని, దేశ జనాభాలో 64 శాతం మంది సామాజిక భద్రతతో లబ్ది పొందుతున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.

సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించిన రోజ్ గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రదానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో చేపట్టిన పలు సంస్కరణలు మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు దోహదపడ్డాయని చెప్పారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, మహిళలు సాధికారత కల్పించడం ద్వారా యావత్ ప్రపంచం భారత్ వైపు చూసే పరిస్థితిని తీసుకొచ్చిందని హర్షం వ్యక్త చేశారు. యువత ఉద్యోగం

చేసే వారిలా కాకుండా ఉద్యోగం సృష్టించే వారిలా ఎదగాలని పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగాలు ఉపాధి కల్పించే విధంగా వ్యవస్థని మార్చామని 1.6 లక్షలకు పైగా అంకుర పరిశ్రమలను ఏర్పాటు చేసి, నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా 17.6 లక్షల మందికి ఉపాధి కల్పించామన్నారు.

**------------- బైట్ కిషన్ రెడ్డి -----------**

2017 నుంచి తమ ప్రభుత్వం 8.5 కోట్ల మందికి కొత్తగా ఉద్యోగాలు కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో 114 మందికి కిషన్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. దక్షి మధ్య రైల్వే ఏజీఎం నిరజ్ అగర్వాల్, పీసీపీఓ సిద్దార్థ కత్తి, డీఆర్ఎం భర్తేష్ కుమార్ జైన్ ఈ రోజ్ గార్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థలలో కొత్తగా నియమితులైన 51 వేలకు పైగా యువతకు వీడియో కాన్ఫరెన్సింగ్ నియామక పత్రాలను అందజేశారు.

**MSM**

---------------------------

**మంత్రి పొన్నం ప్రభాకర్**

రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నల్గొండ జిల్లా మాధులపల్లి మండలాల్లో ప్రభుత్వం 60 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, ప్రారంభించి 3.14.7 కోట్ల వ్యయంతో నిర్మించే మాడ్గులపల్లి ఇంటిగ్రేటెడ్ మండల ఆఫీస్ కాంప్లెక్స్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గ్రామాలు, మండలాల్లో మౌలిక సౌకర్యాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. త్వరలోనే గ్రామాలకు పాలనాధికారుల నియామకం జరుపుతామని అన్నారు. కాగా నల్గొండ జిల్లాకు మంజూరు అయిన 40 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ మధ్యాహ్నం జెండా ఊపి ప్రారంభిస్తారు.

**పీటీసీ/నల్గొండ**

-----------------------------

**మంత్రి తుమ్మల**

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో ఈరోజు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలక మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 5 లక్షల రూపాయల సహాయం అందించి, అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. అనంతరం కెవి బంజర గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు.

**PTC, khammam**

----------------------

**నవీన్ మిత్తల్**

2047 విజన్ కు అనుగుణంగా రాష్ట్రంలో ప్రత్యామ్నాయ బొగ్గు వ్యవస్థను రూపొందించాలనీ ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి నవీన్ మిత్తల్ అన్నారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంటును నిన్న సాయంత్రం జెన్కో సీఎండీ ఎస్.హరీష్ తో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ... విద్యుత్తు డిమాండ్ దృష్ట్యా 2026 జనవరి నాటికి యాదాద్రి పవర్ ప్లాంటులో ఉన్న 5వ యూనిట్ లను నిర్మాణం పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలన్నారు.

పిటిసి, నల్గొండ

------------------------------

**ఎప్ సెట్**

ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్వహించిన ఎప్ సెట్ తొలి విడత కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ముగిసిందని, 94 వేల 59 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్నారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన తెలిపారు. ఈ నెల 14, 15 తేదీల్లో వెబ్ ఆప్షన్లలో మార్పులు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఈనెల 18న సీట్ల కేటాయింపు జరుగుతుందని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డెస్క్

-----------------------------

**పీఎం ఈజిపి - ఆసిఫాబాద్**

యువత ఆర్థిక స్వావలంబన కోసం ఉపాధి కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పీఎం ఈజిపి పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక స్టేట్ బ్యాంక్ ఇండియా హెడ్ క్యాషియర్ సునీత సూచించారు. ఆకాశవాణి ప్రతినిధి మహేష్ తో మాట్లాడుతూ... డిగ్రీ పూర్తి చేసి వ్యాపారం చేయాలనుకునే నిరుద్యోగులకు ఇది మంచి అవకాశమని తెలిపారు.

**సౌండ్ బైట్ ... సునీత**

**పిటిసి, ఆసిఫాబాద్**

---------------------------

**బోనాలు**

రేపు జరగనున్న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బోనాలు ఫలహార బండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు. ఎల్లుండి రంగం, పోతరాజుల గావు, అంబారీపై అమ్మవారి ఊరేగింపు ఉంటుంది. పోలీసులు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. 150 కి పైగా కెమెరాలతో ఈ ఉత్సవాలను పోలీసులు పర్యవేక్షించనున్నారు. జాతరలో క్యూ లైన్లతో పాటు ఆలయ పరిసరాల్లో జలమండలి నీటి వసతిని సిద్ధం చేసింది. ఈ సందర్భంగా

నగరంలోని పలు ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ కు 175 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ పేర్కొంది.

**డెస్క్**

---------------------

**కొత్త రేషన్ కార్డుల జారీ**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎల్లుండి సూర్యాపేట జిల్లా, తుంగతుర్తిలో కొత్త కార్డుల పంపిణీని ప్రారంభిస్తారు. 2 లక్షల 40 వేల కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేస్తారు. దీంతో సుమారు 11 లక్షల మంది పేదలకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం వెల్లడించింది. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేయగా, కొత్త రేషన్ కార్డులతో మొత్తంగా 3 కోట్ల 14 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

డెస్క్

---------------------

**హన్మకొండ**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధికి గురైన వారికి పోషకాహార కిట్లు ఇవ్వాలని హన్మకొండ కలెక్టర్ స్నేహా శబరీష్ సూచించారు. హన్మకొండలోని టీబీ హాస్పిటల్ ను ఈరోజు సందర్శించి ప్రజలకు నిర్వహిస్తున్న ఎక్స్ రే పరీక్షల తీరును పరిశీలించారు.

పిటిసి, హన్మకొండ

---------------------

**మంచిర్యాల జిల్లా....**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల జిల్లా జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఇందారం గ్రామంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొని, గంజాయి నియంత్రణలో గ్రామంలోని అనుమానస్పద ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మా ఆకాశవాణి ప్రతినిధి లక్కాకుల శ్రీనివాస్ తో మాట్లాడారు.

సౌండ్ బైట్ ... వెంకటేశ్వర్లు ఏసీపీ జైపూర్

పిటిసి, మంచిర్యాల

----------------------

**వాతావరణం**

రాష్ట్రంలో పలు చోట్ల ఈరోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాయవ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఆవర్తన ద్రోణి ప్రభావంతో ఉత్తర తెలంగాణలో మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈరోజు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**ప్రెస్ నోట్**

----------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

ఎగువ నుంచి వరద వస్తుండడంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 41 అడుగులకు పెరిగింది. దీంతో సుమారు 8 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. మరో రెండు అడుగులు దాటితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు అధికారులు ఇప్పటికే ముందస్తు జాగ్రత్తలు తెలియజేస్తున్నారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

-----------------------

**నాగార్జున సాగర్**

కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 548 అడుగులకు చేరింది.. ఎగువన ఉన్న శ్రీశైలంకు దాదాపు లక్ష 40 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో విద్యుత్ ఉత్పత్తి, క్రస్ట్ గేట్ల ద్వారా లక్షా క్యూసెక్కుల వరకు బయటకు వదులుతున్నారు.

పిటిసి, నల్గొండ

------------------------

**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన**

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ పొందిన వారు యూనిట్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. జిల్లాలో ఈ పథకానికి 1,922 దరఖాస్తులు రాగా, 257 మందిని ఎంపిక చేశామని, ఇందులో 182 దరఖాస్తులను బ్యాంకులకు పంపించామన్నారు. వీరిలో 78 మందికి 76 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు.

పిటిసి, వరంగల్

-------------------------

**మహిళలు - వడ్డీ లేని రుణాలు**

మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం 344 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు విడుదల చేసింది. ఇందులో 300 కోట్లు గ్రామీణ మహిళా సంఘాలకు, 44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు కేటాయించింది. ఈరోజు నుంచి ఈనెల 18 వరకు మహిళా సంఘాల ఖాతాల్లో ఈ డబ్బులు జమ చేసే ప్రక్రియ కొనసాగుతుంది. అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేస్తారు.

డెస్క్

----------------------------

**దివ్యాంగులు - ఆసిఫాబాద్**

దివ్యాంగులు జీవనోపాధి పొందేందుకు ఉపాధి, పునరావాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా సంక్షేమశాఖ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో బ్యాంక్ లింకేజీ లేకుండా నేరుగా 50 వేల రూపాయలు లబ్దిదారులకు అందిస్తామని, ఎల్లుండి నుండి ఈనెల 28 వరకు www.tgobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పిటిసి, ఆసిఫాబాద్

-----------------------